క్లుప్తంగా

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన

ఆళ్లగడ్డ: అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ వీరారెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక నాలుగురోడ్ల కూడలి, ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పలు విన్యాసాలు ప్రదర్శించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో వచ్చే పొగలను ఎవరూ తేలిగ్గా తీసుకోకూడదని తెలిపారు. పొగల మధ్య రెండు నిమిషాలు నిలడినా ప్రమాదమే నన్నారు. ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డివాముల దగ్ధం


ఎల్లావత్తులలో కాలిపోతున్న పశుగ్రాసం

రుద్రవరం: మండలంలోని ఎల్లావత్తులలో సోమవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో హరి,శీనుకు చెందిన రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు రైతులు పాడి పశువులతో జీవనం సాగిస్తున్నారు. పశువులకు ఏడాది పొడవున కడుపు నింపేందుకు దాదాపు రూ.2లక్షల విలువ చేసే గ్రాసం కొనుగోలు చేసి వాములుగా వేసుకున్నారు. అయితే వాముల పై భాగంలో ఉండే విద్యుత్ తీగలు రాసుకొని ప్రమాదవశాత్తు నిప్పులురాలి గడ్డివాములపై పడటంతో ప్రమాదం సంభవించి గ్రాసం కాలిబూడిదైందని చెప్పారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


రాజీనామా పత్రాలను చూపుతున్న 41వ వార్డు వలంటీర్లు

నంద్యాల(సిటీ): పట్టణంలోని పలు వార్డులలో విధులు నిర్వర్తిస్తున్న వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డికి అందజేశారు. 41వ వార్డుకు చెందిన 22 మంది, 27వ వార్డులో 22 మంది, 26వ వార్డులో 24 మంది, 36వ వార్డులో 15మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను కమిషనర్‌కు అందజేశారు.

అక్రమ మద్యం ధ్వంసం

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లా కేంద్రంలోని సెబ్ కార్యాలయం వద్ద వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని సోమవారం ధ్వంసం చేశారు. సెబ్ సీఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ వివిధ కేసుల్లో పట్టుబడిన 100 లీటర్ల మద్యం, 163 లీటర్ల నాటుసారాను సెబ్ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధ్వంసం చేశామని చెప్పారు.

తమిళనాడుకు జిల్లా పోలీసులు


సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ రఘువీర్ రెడ్డి

బొమ్మలసత్రం: తమిళనాడు రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లా నుంచి 199 మంది సివిల్ పోలీసులు, 170 మంది హోం గార్డులను సోమవారం పంపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో ఉంటూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, విధుల్లో భాగంగా ఎటువంటి సమస్య తలెత్తినా తనను ఫోన్‌లో వెంటనే సంప్రదించాలని చెప్పారు. నిబద్ధతగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.

పల్లకీలో విహరించిన ఆది దంపతులు


మహానందీశ్వరుడి దంపతులకు పల్లకీసేవ

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు సోమవారం రాత్రి పల్లకీసేవ కనుల పండువగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని ఆధ్వర్యంలో అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి స్థానిక అలంకార మండపంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, అలంకార పూజ, హారతి పూజలు చేపట్టారు. అనంతరం పల్లకీలో కొలువుంచి ఆలయ ప్రాకారాల్లో పల్లకోత్సవం నిర్వహించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలిచ్చాం


బాలాజీ కాంప్లెక్స్ వద్ద ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి, ఆర్యవైశ్య నాయకులు

బొమ్మలసత్రం: అర్హత ఆధారంగా పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల పట్టణంలోని 12వ వార్డు బాలాజీ కాంప్లెక్స్, 10వ వార్డు ముల్లాన్ పేటలో ఇన్‌చార్జ్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ మజీద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానికులను అభ్యర్థించారు. మైనార్టీలు, ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా నిలిచినందునే వారు తమతో ఉన్నారన్నారు. భవిష్యత్‌లో వారికి మరింత మంచి చేసేందుకు జగనన్న సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, పోచా జనార్దన్ రెడ్డి, రవికృష్ణ, డాక్టర్ రాకేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చింత సుదర్శన్ రెడ్డి, బిందెల సుదర్శన్, రామలింగారెడ్డి, పడకండ్ల సుబ్రహ్మణ్యం , సలాంముల్లా, దాల్‌మిల్ అమీర్, బెస్త సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్, నెరవాటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్, నంది ప్రింటింగ్ సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నిరంజన్ రెడ్డి, డాక్టర్స్ వింగ్ రఫీ, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, గంగుల జనార్దన్ రెడ్డి, అడ్డగల్లా మల్లికార్జున్, కంభం శ్రీనివాస్, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, బింగుమల్ల శ్యాంసుందర్ , రత్నబాబు, షహన్‌షా, దుద్యాల సురేష్, సుబరమయ్యా, నిరవటి రవికుమార్ ఆంధ్ర మెడికల్ రమేష్, కత్తి శంకర్, విజయ్, మక్బుల్, ఆసిఫ్, అమీర్, పాన్ షావలి, మబ్బులు హుసేన్, రాజా, అజిల్, ఖాజా, సురేష్, షేక్షా, అక్బర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సంక్షేమానికి బాటలేశాం

గోస్పాడు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సంక్షేమానికి బాటలు వేశామని నంద్యాల నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎం .కృష్ణాపురం, ఒంటివెలగల గ్రామాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శిల్పా మాట్లాడుతూ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వాటిని మరింతగా చేసేందుకు తమకు మరోసారి అవకాశమివ్వాలని ఇందుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తనను, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ ఆర్థర్ సైమాన్, సర్పంచ్‌లు కోటేశ్వరరెడ్డి, రాజారెడ్డి, ఉపసర్పంచ్ బొక్కెం నాగేశ్వరరెడ్డి, పార్థ సారథి రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎం.కృష్ణాపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, పీపీనాగిరెడ్డి


వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

మరింత సంక్షేమాభివృద్ధికి సహకరించండి

దొర్నిపాడు: గత ఐదేళ్లలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేశాం. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చాం. మరింత అభివృద్ధి, సంక్షేమం అందజేయడానికి వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని గుండుపాపల గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. టీడీపీ హయాంలో పథకాల కోసం ఎలాంటి ఇబ్బందులు పడ్డారో అవి పునరావృతం కాకుండా ఆ పార్టీకి మరోసారి ఓటుతో బుద్ధి చెప్పాలని చెప్పారు. చంద్రబాబు మోసాలను, జగనన్న పాలనను టీడీపీ పాలనతో పోల్చి వివరించారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు, బాలవెంకటరెడ్డి, భూమా చెంచిరెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, నాయకులు డాక్టర్ మల్లు రామేశ్వరరెడ్డి, జక్కుల రాముడు, పల్లె శివ శంకర్‌రెడ్డి, శివరామిరెడ్డి, నాగేశ్వరరావు, విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల జయసింహారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట తప్పని నాయకుడు జగన్


చెన్నూరులో ప్రచారం చేస్తున్న గంగుల సారికారెడ్డి

చాగలమర్రి: మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీంటిని నేరవేర్చిన ఏకైక పాలకుడని, రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సీఎం గెలిపిస్తే ఇంతకు మించిన సంక్షేమం, అభివృద్ధి చేస్తారని గంగుల సారికారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మల్లెవేముల గ్రామంలో సర్పంచ్ సరోజమ్మ, జ్యోతీశ్వరరెడ్డి, ఈదుల మల్లారెడ్డి, స్వామిరెడ్డి, బాబుల్‌రెడ్డితో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గంగుల బిజేంద్రా రెడ్డి, పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అడ్వకేట్ సరిత, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ జి.లక్ష్మీదేవి, ఎంపీపీ వీరభద్రుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీరెడ్డి, సర్పంచ్ గోవిందయ్య, ఎ.జగదీశ్వరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, దస్తగిరిరెడ్డి, శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

శిరివెళ్ల: చెన్నూరు గ్రామ పంచాయతీని ఎంతో అభివృద్ధి చేశాం, మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేయాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి అన్నారు. సోమవారం చెన్నూరులో ఇంటింటి ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ నాయక్ వసీం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచు చిట్టిబాబు, ఎంపీటీసీ సులోచన, మాజీ సర్పంచు మేర్వ నాగభూషణంరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కుల్లాయ్‌రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, బోయ నాగరాజు, బందారు నాగేశ్వరరావు, వీరభద్రుడు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన పెంచుకోండి


వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పిస్తున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

నంద్యాల(న్యూటౌన్): పోలింగ్ విధులపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సంపూర్ణ శిక్షణ పొంది పూర్తి అవగాహన తెచ్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

మరో అవకాశం ఇవ్వండి


సంక్షేమ పథకాలు వివరిస్తున్న కౌన్సిలర్ నాగినిరవి సింగిరెడ్డి

నంద్యాల టౌన్: నంద్యాలను అభివృద్ధి చేశామని, మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని 36వ వార్డు కౌన్సిలర్, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి సతీమణి నాగినిరవి సింగారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని 15వ వార్డు గిరినాథ్ సెంటర్, 14వార్డు సరస్వతి నగర్‌లో కౌన్సిలర్లు అనూష, విమలమ్మ, వార్డు ఇన్‌చార్జ్‌లు సాయిరాం రెడ్డి, సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు.

ఎన్‌డీఏ కూటమిని ఓడించండి

నంద్యాల(న్యూటౌన్): కేంద్రంలో బీజేపీని, రాష్ట్రంలో టీడీపీని ఓడించాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పుల్లా నరసింహులు అధ్యక్షతన జరిగిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీకి వత్తాసు పలుకుతున్న పార్టీలను ఓడించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వ ఆస్తులన్నింటిని ఆదానీ పరం చేశారని ఆరోపించారు. ధరలు పెరిగిపోయి సామాన్యుడు జీవించే పరిస్థితుల్లో లేడన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా సీఏఏ చట్టాన్ని అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు కడప స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ తరహాలో నిధులు ఇవ్వడంలో కేంద్రం విఫలమైందని మండిపడ్డారు.నాయకులు గౌస్, వెంకటలింగం, తోటమద్దులు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, శివ, జైలాన్, నిర్మలమ్మ, బాషా, సాయి పాల్గొన్నారు. కాగా.. సాయిబాబానగర్‌లోని కార్యాలయంలో మంగళవారం జిల్లా సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు.

ఒలంపియాడ్‌లో విద్యార్థిని ప్రతిభ

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని ఎల్‌కేఆర్ గ్లోబల్ పాఠశాలలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ ఒలింపియాడ్‌లో తమ విద్యార్థిని ఫస్ట్ ర్యాంకు సాధించిందని ఆ పాఠశాల డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి సోమవారం తెలిపారు. ఒలంపియాడ్ పరీక్షల్లో 6వ తరగతి చదువుతున్న వాల్మీకి లోకేశ్వర్ మొదటి ర్యాంకు సాధించిందని చెప్పారు.

ఉపాధి పనుల పరిశీలన


పెద్దబోధనం వద్ద కూలీలకు సూచనలిస్తున్న సురేంద్రకుమార్

చాగలమర్రి: ఎండలు అధికంగా ఉన్నందున ఉపాధి కూలీలు ఉదయం 5:30 పనులకు వెళ్లి 10:30 గంటలకు ఇంటికి చేరుకోవాలని జిల్లా అంబుడ్స్‌పర్సన్ సురేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దబోధనం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. టార్పాలిన్ పట్టలతో గుడారాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుర్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉద్యాన పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. ఏపీఓ నిర్మలాదేవి ఉన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు ఎస్‌పీజీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎం.సుగుణపాల్(59) సోమవారం వైఎస్సార్ జిల్లా, ప్రొద్దుటూరు పట్టణంలో గుండెపోటుతో మృతి చెందారు. జ్ఞానాపురం చర్చిలో పాదర్‌గా కూడా సేవలందించేవారు. ఆయనకు భార్య నిర్మలాదేవి, కుమారులు ప్రేమ్‌కుమార్, విక్టర్ రెనాల్డ్ ఉన్నారు. ఆయన మృతికి ఎస్‌టీయూ మండల శాఖ సంతాపం ప్రకటించింది.

రేపు సీతారాముల కల్యాణం

కోవెలకుంట్ల: శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన రామాలయాల్లో బుధవారం సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించనున్నారు. మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలోని సీతారామాశ్రమంలో భద్రాచలం తరహాలో సీతారాముల కల్యాణం కమనీయంగా జరుపనున్నారు. పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో శ్రీరామచంద్రమూర్తి, సీతామహాదేవి కల్యాణ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని వెలగటూరు, భీమునిపాడు, కలుగొట్ల, రేవనూరు, కంపమల్ల, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లో భక్తులు కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

చాగలమర్రి: స్థానిక బుగ్గ రస్తా వీధిలో నివాసం ఉంటున్న గరీబ్ మహబూబ్‌బాషా నుంచి సోమవారం 23 అక్రమ మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమణయ్య తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.

అభ్యసన సామర్థ్యాలకు ‘శ్లాస్’

- నేటి నుంచి 4వ తరగతి విద్యార్థులకు పరీక్షలు
- 103 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహణ
- హాజరు కానున్న 3,186 మంది విద్యార్థులు

నంద్యాల(న్యూటౌన్): పై తరగతిలోకి వెళ్లే ముందు కింది తరగతిలో సాధించాల్సిన అభ్యసన ప్రక్రియలను సాధిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకునేందుకు విద్యాశాఖ ఏటా ర్యాండమ్‌గా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షిస్తోంది. ముఖ్యంగా ప్రాథమిక దశలో చతుర్విధ ప్రక్రియల్లో విద్యార్థి పూర్తి స్థాయిలో పట్టు సాధించారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకునేందుకు పలు పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతేడాది నవంబరు 3న సీస్ పరీక్షలు నిర్వహించగా, ప్రస్తుతం 4వ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ లెర్నింగ్ అచీవ్‌మెంట్ సర్వే (శ్లాస్) ఏర్పాటు చేశారు. ఈనెల 16వ తేదీన శ్లాస్ పరీక్షను జిల్లాలో ఎంపిక చేసిన 103 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. ఎంపిక చేసిన పాఠశాలలకు చెందిన 3,186 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

చతుర్విధ ప్రక్రియలపై పట్టు..

విద్యార్థి ఆయా తరగతిలో సాధించాల్సిన విద్యా ప్రమాణాలు ఎంతవరకు సాధిస్తున్నారో తెలుసుకునేందుకు విద్యాశాఖ ప్రయత్నిస్తోంది. ఉన్నత పాఠశాల విద్యార్థి తెలుగు పుస్తకం ధారాళంగా చదవలేకపోవడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు సాధించ లేకపోతున్నారనే విమర్శలున్నాయి. అందుకే ప్రాథమిక దశ నుంచే తెలుగు చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలపై పట్టు సాధించేలా వినూత్న కార్యక్రమాలను చేపడుతోంది.

జిల్లాలో పరిస్థితి ఇదీ...

శ్లాస్‌ను నాలుగో తరగతి విద్యార్థులకు తెలుగు, గణితం, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో పరీక్షను నిర్వహిస్తారు. ఎంఈఓల పర్యవేక్షణలో సీఆర్పీలు పరీక్ష నిర్వహించనున్నారు. 29 మండలాల్లోని 73 ప్రాథమిక, ప్రాథమికోన్నత, 20 ఉన్నత, 23 ప్రైవేటు పాఠశాలల్లో పరీక్ష చేపట్టనున్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇంగ్లిష్, గణితం పరీక్షకు 1,056 మంది, తెలుగు, గణితం పరీక్షకు 1,066, ఇంగ్లిష్, గణితం పరీక్ష 1,064 మంది రాయనున్నారు.

పకడ్బందీగా నిర్వహిస్తాం



గతేడాది నవంబరులో నిర్వహించిన ‘సీస్’ పరీక్షల మాదిరిగానే శ్లాస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం. విద్యార్థుల్లోని కచ్చితమైన సామర్థ్యాలు తెలుసుకునే ప్రయత్నమే శ్లాస్. సీఆర్పీల ఆధ్వర్యంలో పరీక్షలు జరుగుతాయి. ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణకు సహకరించాలి.

– సుధాకర్‌రెడ్డి, డీఈఓ, నంద్యాల

అఖిలప్రియకు షాక్

- వైఎస్సార్‌సీపీలో చేరిన గోవిందపల్లె గౌడపండ్ల పెద్దకొండయ్య అనుచరులు


ఎంపీ పోచా, ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గోవిందపల్లె వాసులు


గంగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న చింతకొమ్మదిన్నె టీడీపీ కార్యకర్తలు


శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో గంగుల ప్రభాకర్‌రెడ్డి

శిరివెళ్ల: భూమా అఖిలప్రియకు షాక్ తగిలింది. సోమవారం గోవిందపల్లెలోని టీడీపీ మద్దతుదారుడు మాజీ సర్పంచు గౌడ పండ్ల పెద్ద కొండయ్య అనుచర వర్గం 150 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. విజయా డెయిరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్‌రెడ్డి, గౌడ సంఘం నాయకుడు పెద్ద వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. వీరికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. తమ పార్టీలో చేరుతున్న వారిని టీడీపీ నాయకులు బెదిరిస్తున్నారని వారి తాటాకుల చప్పుళ్లకు భయపడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. గంగుల విజయసింహారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ సలాం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచు మరియమ్మ, ఉప సర్పంచు శేషారెడ్డి, సొసైటీ చైర్మన్ నర్ల రాజశేఖరరెడ్డి, నాయకులు ఎరికలరెడ్డి, లింగారి పుల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు.. బాలు, సుధాకర్, రమేష్, కృష్ణ, బాల సుబ్బయ్య, బాల లింగమయ్య, శ్రీరాములు, సుబ్బయ్య, శేషు, నాగేంద్ర, నరసింహ, సురేష్, గోపాల్, మనోహర్, నారాయణ, శేషకాంత్, మోహన్ చేరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆళ్లగడ్డ: మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కాటసాని నారాయణరెడ్డి, జగదీష్‌రెడ్డి, మధు, తిరుపతి, సర్వల్లో అభి, మైల ఓబులేసు, నాగన్న, శ్రీను, హుసేన్, హుసేన్‌బాషా, బాల ఓబయ్య, నరసింహ, పుల్లయ్య, పక్కృద్దీన్, సైమన్‌తో పాటు సుమారు 30 కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, సన్నల ప్రభాకర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

యర్రగుంట్ల గ్రామానికి చెందిన..

ఆళ్లగడ్డ: శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు సోమవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పూలరంగడు, శంకర్, నడిపి రంగయ్య, లక్ష్మయ్య, బాలరంగన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి గంగుల ప్రభాకర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రామకృష్ణారెడ్డి, దస్తగిరి, వెంకటనాగకిరణ్, నరసింహుడు, నాగన్న, నాగరాజు, లింగమయ్య పవన్‌కుమార్, సోమన్న, రామలింగేశ్వరుడు, మధు, నరేంద్ర, వెంకటరమణ, మనోజ్‌కుమార్, రవి, గురునాగేశ్వర్, సుబ్బరాయుడు, రాజేష్, తిమ్మరాజు, సంజీవరాయుడు, రామ్‌కుమార్, రంజిత్, రంగప్రసాద్, రమేష్ తమ కుటుంబాలతో కలిసి పార్టీలో చేరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని 24వ వార్డుకు చెందిన సాయిబాబానగర్ టీడీపీ నాయకులు మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. సాయిబాబానగర్‌కు చెందిన టీడీపీ మైనార్టీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి అబ్దుల్‌సలాం, కుటుంబ సభ్యులు, మరో 25 కుటుంబాలు వార్డు ఇన్‌చార్జ్ రహంతుల్లా ఆధ్వర్యంలో పార్టీలో చేరగా శిల్పామోహన్‌రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నబిరసూల్, ఖాజామొహిద్దీన్, బషీర్, అక్బర్‌బాషా, హుసేన్‌బాషా, ఖలీల్, అబ్దుల్‌హాదీ, అబ్దుల్‌వాహీద్, జాకీర్, ఫరూక్, నూర్ బాషా, అజారుద్దీన్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో వీణానాదం



వీణపై భక్తిగీతాలను ఆలపిస్తున్న కళాకారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళావేదికపై హైదరాబాద్‌కు చెందిన వీణా అకాడమీ వారిచే వీణానాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహాగణపతిం, భో శంభో, లింగాష్టకం, హిమగిరి తనయ, భవ్య భూషితాంగ, అర్ధనారీశ్వరం తదితర గీతాలను లక్ష్మీపద్మావతి, లక్ష్మీరాజు ఉమామహేశ్వరి, కిరణ్మయి, రాణి, సుచరిత తదితరులు వీణపై ఆలపించారు. కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని గుణరంజన్ అందించారు.